శంభో మహాదేవ

ఆదాయం : 11

వ్యయం: 14

# రాశిఫలాలు

గౌరవం: 04

అ గౌరవం: 07

## శ్రీ నందననామ సంవత్సర 2012 - 2013 సంవత్సర రాశి ఫలాలు

**వృషభరాశి –** ఈ రాశి వారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. ప్రతి పనికి ఎంతో కష్టపడితే గానీ ఫలితం లభించదు. జ్యేష్ఠ సంతానం వల్ల చికాకాకుల ఏర్పడతాయి. ఆర్థికపరిస్థితి సర్దుబాటు తోనే నడుస్తుంది. మీరు అనుకున్న కార్యక్రమాలకు మీరు అనుకున్న బడ్జెట్ దాటి పోతుంది. విద్య, పోటీ పరీక్షలు విదేశీయానం, విదేశాలలో చదువుకొనడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. గ్రీన్‌కార్డుకోసం ప్రయత్నం చేసే వారికి సానుకూల ఫలితాలు వస్తాయి. గురువు ద్వాదశి రాశి సంచారం, తదుపరి జన్మరాశిబి సంచారం, శని షష్ఠమ స్థాన సంచారం, కేతువు జన్మరాశి వ్యయస్థానం యందు. రాహువు షష్ఠమ, సప్తమ స్థాన సంచారం సూర్యచంద్ర గ్రహణాలు, గురుశుక్రమౌఢ్యములు ప్రధాన ఫలితాలు నిర్దేషిస్తున్నాయి. మీ ఆధ్వర్యంలో నడిచే సంస్థలకు వ్యాపారాలకు అధికారుల వల్ల చికాకులు ఏర్పడతాయి. అడుగడుగునా రాజకీయ పలుకుబడి ఉపయోగించవలసి వస్తుంది. కోర్టు సంబంధమైన వివాదాలు కొత్త మలుపు తిరుగుతాయి. న్యాయవాదులను మార్చవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కుటుంబపరంగా ఆర్థికభారం అధికం అవుతుంది. వృద్ధులు, పెద్దల సంక్షేమానికి ఎక్కువగా ఖర్చు చేయవలసి వస్తుంది. ఆదర్శవంతమైన మార్గంలో సక్రమంగా నడుస్తున్న బంధువర్గం నుండి విమర్శలు వస్తాయి. ఇది ఎంతో బాధ కలిగించే అంశంగా మారుతుంది. సంతాన పురోగతి కోసం గట్టిగా ప్రయత్నిస్తారు. వాళ్ళను మంచి మార్గంలో పెట్టడానికి సన్నిహితుల సహాయ సహకారాలు తీసుకుంటారు. పిల్లలు అనుకున్న పురోగతి సాధిస్తారు. మీ మానసిక వ్యధను వృధా చేయరు. రెండు మార్గాల మధ్య ఏర్పడిన విభేదాలు మధ్యమ మార్గంగా మీకు లాభిస్తాయి. రాజకీయంగా అనుకూలంగా ఉంది. వ్యవసాయ సంబంధమైన ఉత్పత్తులు అందుకు సంబంధించిన వ్యాపార వ్యవహారాలు మధ్యస్తంగా ఉంటాయి. చిల్లర ఖర్చులు అధికం అవుతాయి. దూరప్రాంతంలో ఉన్న మీ వాళ్ళను కొంతకాలం ఆర్థికంగా ఆదుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కొనుగోళ్ళు చేసిన స్థిరాస్తుల విలువ పెరిగినా వాటిని అమ్మడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రతి విషయంలోనూ ఇంట్లో వాళ్ళ జోక్యం అధికం అవుతుంది. జోక్యానికి అడ్డుకట్ట వేస్తే విభేదాలు, తగాదాలు, ప్రశాంత వాతావరణం లోపిస్తుంది. అందుకే నూటికి 90% మీరే సర్దుకుపోతారు. బలవంతులు, సమర్థులు అని నమ్మి కొంతమందితో కలిసి మీరు చేసే వ్యాపార వ్యవహారాలు చేదు అనుభవాలు మిగులుస్తుంది. సంస్థ పూర్తిగా దివాళా తీయకముందే తెలివిగా తప్పుకుంటారు. మీరు ఊహించనటువంటి వ్యాపారంలోనే లాభాలు వస్తాయి. ఎంతోకాలంగా అనుకుంటున్న గృహనిర్మాణం ఈ సంవత్సరము ముడిపడుతుంది. వాహనాన్ని మార్పు చేస్తారు. మీ సంతానంలో ఒకరు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. మంచి ఉద్యోగము సాధిస్తారు. ఈ వృషభరాశి వారికి ఈ సంవత్సరము పోటీ పరీక్షలు బాగా కలిసి వస్తాయి. విజయప్రాప్తి పరిస్థితుల ప్రభావం వలన అంతరాత్మసాక్షికి విరుద్ధంగా ఇష్టంలేని వ్యక్తులతో కలిసి పని చేయవలసి వస్తుంది. అక్కడ కూడా మీ శక్తి సామర్థ్యాలు గుర్తించబడతాయి. ప్రఖ్యాతి లభిస్తుంది. అయితే ఇదంతా మీ మనస్సుకి నచ్చని కథ. ఈ పోటీ ప్రపంచంలో నిలద్రొక్కుకోవడానికి కుటుంబాన్ని

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

పోషించుకోవడానికి ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు గట్టి పునాది వేయడానికి అందుకు అవసరమైన ధనం కోసం సిద్ధాంతాలని ఫణంగా పెట్టవలసి వస్తుంది. ప్రక్కన పెట్టవలసి వస్తుంది. ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. నిరుద్యోగులైన వారికి మంచి ఉద్యోగము లభిస్తుంది. లోహపు వ్యాపారాలు, స్టేషనరీ వ్యాపారాలు, హోటల్ వ్యాపారం, మద్యం, మాంసం, ఆహారధాన్యాలు, నూనెకు సంబంధించిన వ్యాపారాలు మొదలైనవి కలిసి వస్తాయి. చేజారి పోయిందనుకున్న ఒక ఆస్తి (పూర్వీకుల) తిరిగి మీ చేతికి వస్తుంది. మీరు పడుతున్న కష్టాన్ని పిల్లలు గుర్తిస్తారు. ప్రేమానురాగాలతో మీ పట్ల ప్రవర్తిస్తారు. ఈ రకమైన సంఘటనలు మీ భావోద్వేగానికి, మానసిక ఉల్లాసానికి, కారణం అవుతాయి. చిల్లరమల్లర తగాదాలు అందువల్ల కొంతమందితో విభేదాలు ఏర్పడతాయి. కొన్ని సందర్భాలలో ఇది ఇబ్బంది కలిగించే అంశంగా మారుతుంది. విహారయాత్రలు, తీర్థయాత్రలు, మానసిక సంతోషానికి కారణం అవుతాయి. ఆధ్యాత్మిక విషయాల పట్ల ఎక్కువగా ఆకర్షితులవుతారు. దొంగస్వామీజీల వల్ల నష్టపోతారు. ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం లాభిస్తుంది. స్త్రీలతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. నూతన వ్యాపారం నెలకొల్పడానికి బ్యాంక్ ద్వారా భారీ ఋణం కోసం ప్రయత్నిస్తారు. ఋణాలు మంజూరు అవుతాయి. కళాసంబంధమైన విషయాలు చలనచిత్ర సంబంధమైన విషయాలు కొంతమేర లాభిస్తాయి. ముఖ్యమైన సభలలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ప్రజా సంబంధాలు పెంచుకుంటారు. బరువైన బాధ్యతలను దించుకోగల్గుతారు. వివాహాది శుభకార్యాల విషయంలో మీ మనోవాంఛ నెరవేరుతుంది. అవివాహితులైన వారికి ఈ సంవత్సరం వివాహకాలం. కొన్ని సంబంధాలు దగ్గర వరకు వచ్చి ఆగిపోయినా... చివరకు మంచి సంబంధమే కుదురుతుంది. శుభకార్యాలకు మీరు ఊహించిన దానికంటే రెట్టింపు ఖర్చు అవుతుంది. చేయి బదుళ్ళు ఋణాలు తప్పని సరి అవుతాయి. భాగస్వామ్య వ్యాపారాలలో జరుగుతున్న మోసాలను గ్రహించి నమ్మక ద్రోహులను సాగనంపుతారు. అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం అవుతుంది. మితిమీరిన ఆత్మవిశ్వాసం, నమ్మకం మీకు నష్టం కలిగిస్తాయి. వైరివర్గానికి మీ రహస్యాలు తెలియకుండా తగిన జాగ్రత్తలు వహిస్తారు. విడిపోవాలని నిర్ణయించుకున్న భార్యాభర్తలు చట్టపరంగా విడిపోవడం జరుగుతుంది. కొంతమంది విషయంలో పెళ్లి చేదు అనుభవంగా మారుతుంది. ద్వితీయ వివాహ యత్నాలు ఫలిస్తాయి. జీవితం ఓ గాడిలో పడుతుంది. గతించిపోయిన ఆత్మీయుల జ్ఞాపకాలు మనస్సును బాధిస్తాయి. కొన్ని సందర్భాలలో మార్గదర్శకం అవుతాయి. సమాజంలో ఉన్నత స్థాయి కలిగి మహోన్నతమైన భావాలు కలిగిన వ్యక్తులతో కొంతకాలం కలిసి పనిచేస్తారు. వాళ్ళకు మీరు సన్నిహితులు అవుతారు. ఇది మీకు ఎంతో సంతృప్తికరంగా మారుతుంది. దైవానుగ్రహం ఉంటే ఏదైనా సాధ్యమే అని కాలం మరోసారి ఋజువు చేస్తుంది. మీ సంస్థ ప్రాబల్యం పెంచుకోవడానికి మీరు చేపట్టిన నూతన పథకాలు మంచి ఫలితాన్ని ఇస్తాయి. చట్టపరమైన చిక్కులో ఉన్న మీ సన్నిహితులను కాపాడవలసిన బాధ్యత మీపై పడుతుంది. స్నేహితుల కోసం, సన్నిహితుల కోసం, బంధువులకోసం, మీ ధనాన్ని పరపతిని ఉపయోగించవలసిన వస్తుంది. స్థాయి తక్కువ మనుషుల తోటి, కర్కోటకులతోటి వ్యవహారాన్ని నడిపించవలసి వస్తుంది. మీరు చెప్పిన జాగ్రత్తలు మొత్తం తుంగలో త్రొక్కినందుకు తగిన ఫలితమే లభించదని మీ వాళ్ళు బాధపడతారు. లంచాలు ఇవ్వడం మీకు ఇష్టం లేకపోయిన సమాజంలో అదొకభాగం అవుతుంది. మీ వేదనకు కారణం అవుతుంది. మీడియా ద్వారా కొన్ని అక్రమాలను బయటకు తీసుకు వస్తారు.

ఉద్యోగపరంగా మంచి అవకాశం రావడం వల్ల వేరే కంపెనీకి మారతారు. Job Satisfaction ఉంటుంది. మీ పరపతిని ఉపయోగించి బంధువులకు, స్నేహితులకు ఉద్యోగాలపరంగా సహాయం చేస్తారు.

Copyright © 2012 mulugu.com All Rights Reserved

మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు మీరు చేసే బినామీ వ్యాపారాలు లాభిస్తాయి. వ్యాపార సంస్థలను విస్తరింప జేయటమే ధ్యేయంగా దివారాత్రులు కష్టపడతారు. అనుకూల ఫలితాలు సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలలో మీ పేరును తగ్గించుకుంటారు. కోళ్ళ ఫారాలు, పశువుల పెంపకం (డైరీ) ఫారిన్ కొలబ్రేషన్ కంపెనీలతో లావాదేవీలు మొదలగునవి లాభిస్తాయి. కళా సాహిత్యరంగాలలో మీరు చేసిన కృషికి మంచి ఫలితాలు లభిస్తాయి. ఆకస్మిక ధన ప్రాప్తి కలుగుతుంది. కళా సాహిత్య రంగాలలో మీరు చేసిన కృషికి మంచి గుర్తింపు లభిస్తుంది. మీ క్రియేటివిటీతో రూపొందించిన సీరియల్స్, డాక్యుమెంట్స్ మంచి ఆదరణకు నోచుకుంటాయి. కార్యాలయాల్లో ఇతరుల అసమర్ధత మీ పాలిట వరం అవుతుంది. ముఖ్యమైన బాధ్యతలు అధికారాలు మీ చేతికి అప్పగించబడతాయి. కుటుంబంలో ప్రశాంత వాతావరణం ఏర్పరచుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలించవు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. ఆయుర్వేద వైద్యం వల్ల ఉపశమనం లభిస్తుంది. యోగా, మెడిటేషన్ పట్ల ఎక్కువగా ఆసక్తి చూపుతారు. వాటివల్ల ప్రయోజనం నామమాత్రంగానే ఉంటుంది. కొత్తకొత్త ఆహార నియమాలు పాటించడం వల్ల ప్రయోజనం కలుగకపోగా, ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. మీకు రావలసిన ధనం కొంతమంది దగ్గర చిక్కున పడుతుంది. దీని గురించి మధ్యవర్తి పరిష్కారాలు, కోర్టులను ఆశ్రయించడం జరుగుతుంది. ఆ క్షణం అనుకూల ఫలితాలు లేకపోయినా రావలసిన సొమ్ముకు ఇబ్బందిలేని పరిస్థితి ఏర్పడుతుంది. గతంలో మీపై వచ్చిన ఆరోపణల తాలూకు కోర్టు కేసులు మీకు సానుకూలంగా తీర్పులు వస్తాయి. దీనివల్ల మీకు రావలసిన ఒక పెద్ద ప్రయోజనం దక్కుతుంది. స్త్రీ సంతానం పట్ల విశేషమైన ప్రేమ చూపుతారు. ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతారు. దీనికి మీ బంధువుల నుంచి నిరసన వ్యక్తం అవుతుంది. వాళ్ళ ఈర్ష్యాద్వేషాలు స్పష్టంగా బయటపడతాయి. అయిన వాళ్ళతో సంబంధాలు చేసుకోవాలన్న మీ నిర్ణయాన్ని మార్చుకుంటారు. విందులు, వినోదాలకు కొంతకాలం దూరంగా ఉండాలని నిర్ణయించు కుంటారు. క్రమశిక్షణ పద్ధతులలో నడుచుకుంటారు. మీలో వచ్చిన మార్పుకు కుటుంబ సభ్యులలో ఆనందం వెల్లివిరుస్తుంది. ఆర్థిక ప్రోత్సాహం బాగుంటుంది. కాంట్రాక్టులు, సబ్‌కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగంలో అధిక శ్రమ అబద్ధాలు చెప్పి పని తప్పించుకునే సిబ్బంది వలన ఇబ్బంది కలుగుతుంది. కొన్ని సందర్భాలలో విశ్రాంతికి సమయం ఉండదు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి శారీరకంగా, మానసికంగా శ్రమిస్తారు. ఎప్పుడెప్పుడు ప్రయాణాలు చేయాలో వాటికి సంబంధించిన తేదీలను చాలా ముందుగానే నిర్ణయించుకుంటారు. ప్రభుత్వపరమైన ఉత్తర్వులు కొన్ని అనుకూలంగా వస్తాయి. వెన్నునొప్పి, కీళ్ళ నొప్పులు ఇబ్బంది కలిగించవచ్చు. సమయానికి ఆహారం, నిద్ర అవసరం అని గ్రహిస్తారు. కానీ ఆచరణలో పెట్టలేరు. ముఖ్యమైన వ్యక్తులతో రహస్యమైన సమావేశాలు, చర్చలు, కొనసాగిస్తారు. అనుకున్న పురోగతిలో 25% సాధిస్తారు. శుభకార్య చర్చలలో ఫలప్రదమైన ఫలితాలు వస్తాయి. అయితే మంచి అవకాశాలు వచ్చిన సంతృప్తి పడని వాళ్ళతో మీకు ఇబ్బందులు వస్తాయి. సొంతవాళ్ళుగా భావించిన వ్యక్తులు మీ దగ్గర రహస్యాలను దాచటం మీ కోపానికి, అసంతృప్తికి కారణం అవుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో భూమి, వాహన సంబంధమైన విషయాలు కొనుగోలు అమ్మకాలకు సంబంధించి వ్యవహారాలు లాభిస్తాయి. గతంలో ఆగిపోయిన ఓ అమ్మకం వల్ల ప్రస్తుతం లాభం పొందుతారు. ఆశించిన వాటిపై అంతగా లాభాలు రావు. యాదృచ్ఛికంగా చేసిన కార్యక్రమాల వల్ల ప్రయోజనాలు ఎక్కువగా వస్తాయి. కొన్ని ప్రమాదాలు తప్పుకొని చేదు వాస్తవాలు తెలుసుకుంటారు. కపటం లేని మనుషులు సహాయంగా ఉంటారు. ప్రతిరోజూ నాగసింధూరం ధరించండి. విద్యార్థినీ,

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

విద్యార్థులు అప్లికేషన్స్ పెట్టేటప్పుడు జత చేయవలసిన కాగితాల విషయంలో జాగ్రత్త వహించాలి. మీ పట్ల హేళన భావం కలిగిన వారికి మీ ఉన్నతతో తగిన సమాధానం చెప్పగలరు. విద్యార్థిని విద్యార్థులు మేధాదక్షిణామూర్తి రూపు ధరించాలి. వృషభరాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరము మహాపాశుపత కంకణంధరించాలి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన, ప్రతిశుక్రవారం లక్ష్మీతామర వత్తులతో మహాలక్ష్మీదేవి పూజ చెప్పదగిన సూచన. వ్యక్తిగత జాతకం పరిశీలిస్తే మరిన్ని విషయాలు స్పష్టంగా తెలుస్తాయి.

**వృషభరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలు స్వయం శక్తితో ఉన్నత స్థానాలు అధిరోహిస్తారు. సంసారానికి సంబంధించిన విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. కీళ్ళ నొప్పులు బాధిస్తాయి. ఆర్థిక పరిస్థితి సాధారణంగా ఉంటుంది. విద్యాసంబంధమైన విషయాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన విషయాలు చాలా అనుకూలంగా ఉంటాయి. ఉన్నత స్థానాలలో ఉన్న గురువులు (ప్రొఫెసర్స్, టీచర్స్) మీ పట్ల పక్షపాత ధోరణితో వ్యవహరిస్తారు. పరీక్షలలో రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ లాభిస్తుంది. జీవిత భాగస్వామితో దూరంగా ఉండవలసిన పరిస్థితులు సూచిస్తున్నాయి. జీవితం యాంత్రికంగా సాగుతున్నట్లు తోస్తుంది. సంతానం లేని వారికి పుత్ర సంతాన ప్రాప్తి. భర్త ఇతర స్త్రీలతో సంబంధ బాంధవ్యాలు కలిగి ఉన్నాడన్న విషయం బాధిస్తుంది. అత్తమామల సహాయ సహకారాలు లభించవు. పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదులు, కోర్టు కేసులు అనివార్యం అవుతాయి. పిల్లల విషయంలో సంరక్షణ బాధ్యతను స్వీకరిస్తారు. వాళ్ళను మంచిదారిలో పెడతారు. మీ ప్రవర్తన కారణంగా సంతానం మీకు దగ్గరవుతారు. ఈ రాశిలో జన్మించిన కొంతమంది స్త్రీలు మినహా, ఎక్కువ మంది విడాకులు కోరుకోరు. మీ పేరుమీద జరిగే వ్యాపార వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సహోదర, సహోదరీ వర్గానికి రహస్యంగా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తారు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు కొంత బాధిస్తాయి. పుత్రసంతానం పురోగతి అన్నిరంగాల్లో బాగుంటుంది. కళా,సాహిత్యరంగాల్లో మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. ఊహించనటువంటి గొప్పఆహ్వానాలు అందుతాయి. బ్యూటీపార్లర్, అలంకార సామాగ్రి వ్యాపారాలు అనుకూలిస్తాయి. రాజకీయ పదవీప్రాప్తి లభిస్తుంది.

సామాజికపరమైన ఆందోళన వలన నష్టపోతారు. ఆ నష్టాన్ని మరో రూపేణ భర్తీ చేసుకోగలుగుతారు. శుభకార్యాలకు సంబంధించి మీరు తీసుకునే చొరవ మంచి ఫలితాన్ని ఇస్తుంది. పునః వివాహ ప్రయత్నాలు సంపూర్ణంగా ఫలిస్తాయి. స్వయంకృతంగా తీసుకున్న కొన్ని విషయాల గురించి విచారించవలసిన వస్తుంది. పెద్దల మాట విన్నందుకు ఆవేదన కలుగుతుంది. మీరు వ్యక్తిగతంగా చేసే వ్యాపారాలు మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు లాభసాటిగానే ఉంటాయి. స్టేషనరీ, ప్రింటింగ్, డయాగ్నస్టిక్ సెంటర్స్, లాయర్లు మొదలైన వృత్తి వ్యవహారాల్లో ఉన్నవారికి అనుకూల కాలం. పూల మొక్కలు, వ్యవసాయ ఉత్పత్తులు, జిరాక్స్, టెలిఫోన్ సెంటర్స్ నడిపే వారికి అనుకూలమైన కాలం. సొంత వ్యక్తుల చేతిలో మోసపోవడం జరుగుతుంది. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ప్రతి రోజూ అష్టమూలికా తైలంతో దీపారాధన, సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వరస్వామి వారి పూజ చెప్పదగిన సూచన,


# www.mulugu.com

H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills
Ph: 9014126121, 040-65891748


Copyright © 2012 mulugu.com All Rights Reserved